జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 153 | బుధవారం 29 అక్టోబరు- 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.




అమరావతి,అక్టోబరు28 (సందేశం టైమ్స్): పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్ర తుపాను గా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 10 కిలోమీటర్ల వేగంతో తుపాను కదిలిందని వెల్లడించారు. ప్రస్తుతానికి మచిలీపట్నాని కి 110 కిలోమీటర్లు, కాకినాడ కి 190 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 280 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమైందని వివరించారు. ఈ మేరకు ప్రఖర్ జైన్ ఓ ప్రకటన విడుదల చేశారు.ఈరోజు (మంగళవారం) రాత్రికి కాకినాడ - మచిలీపట్నం మధ్య తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. తుపాను ఏపీ తీరానికి దగ్గరకు వచ్చే కొద్దీ తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు.తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష...

## గత ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చనున్న కూటమి సర్కారు



- జిల్లాల పునర్విభజనపై కసరత్తు
- గత ప్రభుత్వ విభజన అశాస్త్రీయంగా జరిగిందన్న ముఖ్యమంత్రి
- జిల్లాల విభజనను సరిదిద్దాల్సిన అవసరం ఉందని స్పష్టం
- ఇప్పటికే ప్రజాసంఘాల నుంచి వినతులు స్వీకరించిన ఉప సంఘం
- సరిహద్దుల మార్పుపై త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం

అమరావతి,అక్టోబరు28 (సందేశం టైమ్స్) : ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా ఉందని భావిస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు, దానిని సరిదిద్దే చర్యలకు ఉపక్రమించారు. ఈ అంశంపై మంగళవారం ఆయన మంత్రివర్గ ఉప సంఘంతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కీలక సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు, జిల్లాల పునర్విభజనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు హాజరయ్యారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు.గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయ పద్ధతిలో జరిగిందని, దానివల్ల పరిపాలనాపరమైన ఇబ్బందులతో పాటు ప్రజలు కూడా అసౌకర్యానికి గురవుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ విభజనను తక్షణమే సరిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై మంత్రివర్గ ఉప సంఘం పలుమార్లు సమా వేశమైంది. జిల్లాల సరిహద్దుల మార్పులకు సంబంధించి వివిధ వర్గాలు, ప్రజాసంఘాల నుంచి వచ్చిన వినతులను, అభ్యంతరాలను స్వీకరించి నివేదిక సిద్ధం చేస్తోంది.ఈ సమావేశంలో ఉప సంఘం ఇప్పటివరకు జరిపిన కసరత్తును ముఖ్యమంత్రికి వివరించినట్లు సమాచారం. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ, శాస్త్రీయంగా, పరిపాలనకు సౌలభ్యంగా ఉండేలా కొత్త సరిహద్దులను నిర్ణయించాలని సీఎం సూచించినట్లు తెలుస్తోంది. ఉప సంఘం నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలోనే జిల్లాల పునర్విభజనపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## పత్తి రైతులకు సర్కార్ శుభవార్త..


2 లో

అమరావతి, అక్టోబరు28 (సందేశం టైమ్స్) : రాష్ట్రంలో పత్తి రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. (బుధవారం) నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు రేపటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు

## హరీశ్ రావు ఇంట విషాదం.. సంతాపం తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్

2 లో

## మొంథా తుపాను.. ఎమ్మెల్యేలకు లోకేష్ ముఖ్య సూచనలు


మిగతా 2లో...

అమరావతి, అక్టోబరు28 (సందేశం టైమ్స్): రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మొంథా తుపాను తీవ్రతపై మంత్రి నారా లోకేష్ ఆరా తీశారు. వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను వాకబు చేశారు. ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో మంత్రి మాట్లాడారు. అలాగే గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు,

## అమెరికాలో ఘనంగా తెలుగు గ్రంథాలయ వార్షికోత్సవం


మిగతా 2లో...

అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని మెలిస్సా నగరంలో నిర్మించిన శ్రీ ఎన్.వి.ఎల్ స్మారక తెలుగు గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## కేడర్ నుంచి లీడర్ వరకు కదిలి రండి..

## టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం


2 లో

అమరావతి, అక్టోబరు28(సందేశం టైమ్స్) : మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమం లో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (మంగళవారం) టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

## తుఫాను ప్రభావిత జిల్లాల్లో రేషన్ పంపిణీ ప్రారంభం



అమరావతి, అక్టోబరు28(సందేశం టైమ్స్) : తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జిల్లాల ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు చేపట్టింది. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన ప్రకారం, ఈరోజు నుంచే రేషన్ వంపిణీ ప్రారంభమ వుతోంది. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, కాకినాడ, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో రేషన్ లబ్ధిదారులకు సరుకులు అందజేయడం జరుగు తుంది.ఇక తుఫాను ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ జిల్లాల్లో వచ్చే మూడు రోజుల పాటు పెట్రోల్, డీజిల్ కొరత రాకుండా ఆయిల్ కంపెనీలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

## హైవేలపై టోల్ వసూళ్ల జోరు...

# 9 నెలల్లోనే రూ.49 వేల కోట్ల ఆదాయం


2 లో

- ఈ ఏడాది 9 నెలల్లో 16 శాతం పెరిగిన టోల్ ఆదాయం
- రూ.49,193 కోట్లకు చేరిన జాతీయ రహదారుల వసూళ్లు
- వాహనాల రాకపోకలు పెరగడం, టోల్ రేట్ల పెంపే కారణం

మొదటి పేజీ తరువాయి

# అమెరికాలో ఘనంగా తెలుగు గ్రంథాలయ వార్షికోత్సవం

ఇంటర్నెట్ డెస్క్: అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని మెలిస్సా నగరంలో నిర్మించిన శ్రీ ఎన్.వి.ఎల్ స్మారక తెలుగు గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నలజల నాగరాజు తన తండ్రి నలజల వెంకటేశ్వర్లు స్మారకార్థంగా ఈ గ్రంథాలయాన్ని ఏడాది క్రితం ఏర్పాటు చేశారు. ప్రారంభమైన మొదటి సంవత్సరంలోనే శ్రీ ఎన్.వి.ఎల్ స్మారక తెలుగు గ్రంథాలయం, తెలుగు పుస్తక ప్రేమికులకు, సాహిత్యాభిమానులకు ఎంతో చేరువైంది. మొదటి వార్షికోత్సవ వేడుకకు తెలుగు సమాజంలోని అనేకమంది ప్రముఖులు హాజరై ఈ గ్రంథాలయ పాత్రను విశేషంగా కొనియాడారు.

# హైవేలపై టోల్ వసూళ్ల జోరు... 9 నెలల్లోనే రూ.49 వేల కోట్ల ఆదాయం

దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై టోల్ వసూళ్లు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. 2025 క్యాలెండర్ ఇయర్‌లో మొదటి తొమ్మిది నెలల్లో (జనవరి-సెప్టెంబర్) టోల్ ఆదాయం ఏకంగా 16 శాతం వృద్ధితో రూ.49,193 కోట్లకు చేరింది. వాహనాల రాకపోకలు గణనీయంగా పెరగడం, నిర్ణీత కాల వ్యవధిలో టోల్ రుసుములను సవరించడమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణాలని 'ఐసీఆర్ఏ అనలిటిక్స్' మంగళవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.నివేదిక ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో టోల్ చెల్లించే వాహనాల సంఖ్య కూడా 12 శాతం పెరిగి 26,864 లక్షలకు చేరుకుంది. గతేడాది మొత్తం మీద ఎలక్ట్రానిక్ టోల్ వసూళ్లు రూ.57,940 కోట్లుగా నమోదయ్యాయి. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 11 శాతం అధికం. వాహనాల సంఖ్య పరంగా చూస్తే, 2023లో 30,383 లక్షలుగా ఉన్న టోల్ లావాదేవీలు, 2024 నాటికి 32,515 లక్షలకు పెరిగాయి.వాహనాల సంఖ్య కంటే టోల్ ఆదాయం వేగంగా పెరగడానికి భారీ వాహనాల వాటా ఎక్కువగా ఉండటం, టోల్ ఛార్జీల పెంపు వంటి అంశాలు దోహదపడినట్లు ఐసీఆర్ఏ విశ్లేషించింది.పశ్చిమ, దక్షిణ భారతానిదే సింహభాగం

దేశ మొత్తం టోల్ ఆదాయంలో పశ్చిమ, దక్షిణ భారతదేశంలోని కారిడార్ల వాటా సగానికి పైగా ఉండటం స్థిరంగా కొనసాగుతోంది. ఈ ఏడాది 9 నెలల కాలంలో మొత్తం వసూళ్లలో పశ్చిమ భారతదేశం సుమారు 30 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, దక్షిణాది 25 శాతంతో రెండో స్థానంలో, ఉత్తర భారతదేశం 23 శాతంతో మూడో స్థానంలో నిలిచాయి. తూర్పు, మధ్య భారతదేశం కలిపి నాలుగో వంతు వాటాను కలిగి ఉన్నాయి.

ప్రాంతాలను బట్టి మారుతున్న వాహనాల తీరు పశ్చిమ, మధ్య, తూర్పు భారతదేశంలో టోల్ చెల్లించే వాహనాల్లో 50 శాతానికి పైగా వాణిజ్య వాహనాలే (సరుకు రవాణా) ఉంటున్నాయి. ముఖ్యంగా ఒడిశా, ఏపీలోని గనులు-ఓడరేవుల కారిడార్లు, ఛత్తీస్‌గఢ్‌లోని ఖనిజ ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల గుండా పారిశ్రామిక, లాజిస్టిక్స్ కార్యకలాపాలు చురుగ్గా సాగడమే ఇందుకు కారణమని ఐసీఆర్ఏ అనలిటిక్స్ నాలెడ్జ్ సర్వీసెస్ హెడ్ మధుబని సేన్‌గుప్తా వివరించారు.

దీనికి భిన్నంగా, ఉత్తర, దక్షిణ భారతదేశంలో ప్రయాణికుల వాహనాలదే ఆధిపత్యం. ఇక్కడి టోల్ లావాదేవీలలో 65 నుంచి 70 శాతం కార్లు, జీపులే ఉంటున్నాయి. జనసాంద్రత ఎక్కువగా ఉన్న నగరాలు, శివారు ప్రాంతాలు, వ్యక్తిగత వాహనాల వినియోగం అధికంగా ఉండటం వల్ల ఈ ధోరణి కనిపిస్తోంది. మధ్య భారతదేశంలోని %చీఎ-44, చీఎ-47, చీఎ%-52 వంటి కారిడార్లు సరుకు రవాణాతో పాటు అంతర్రాష్ట్ర ప్రయాణికుల రద్దీతో మిశ్రమ వినియోగ నెట్‌వర్క్‌గా మారుతున్నాయని నివేదిక పేర్కొంది.

# కేడర్ నుంచి లీడర్ వరకు కదలి రండి.. టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం

తుపాన్ కారణంగా నేడు, రేపు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు.

ప్రజలను అప్రమత్తం చేయండి...

ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

# మొంథా తుపాను.. ఎమ్మెల్యేలకు లోకేష్ ముఖ్య సూచనలు

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో ఫోన్లో మాట్లాడి తుపాను పరిస్థితులపై ఆరా తీశారు.మొంథా తీవ్ర తుపానుగా మారిన నేపథ్యంలో ఈరోజు చాలా ముఖ్యమని, మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి సాయం కావాలన్నా తమను సంప్రదించాలని శాసనసభ్యులకు సూచించారు. సంక్షోభ సమయంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక, పునరావాస చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. డ్రెయిన్లు పొంగి ప్రవహించకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు లోకేష్‌కు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వివరించారు. అలర్ట్స్ ట్రాకింగ్ మెకానిజం ద్వారా ప్రతి రెండు గంటలకోసారి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.

# పత్తి రైతులకు సర్కార్ శుభవార్త..

2025-26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ

# హరీశ్ రావు ఇంట విషాదం.. సంతాపం తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్



తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా

**ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి**
**సంతాపం ప్రకటించిన ఏపీ మంత్రి నారా లోకేశ్**
**సత్యనారాయణ మృతి బాధాకరమన్న లోకేశ్**
**ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన**
**హరీశ్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**

లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హరీశ్ రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, "తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ గారి మృతి బాధాకరం. వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు.హరీశ్ రావు కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ కష్టకాలంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# ఈమెయిల్ ద్వారా సర్క్యులేషన్ ధృవీకరణ దరఖాస్తులు ఇకపై స్వీకరించరు



610/93/CV Portal/2023-24/NPCS (Part)
GOVERNMENT OF INDIA
OFFICE OF THE PRESS REGISTRAR GENERAL OF INDIA
(MINISTRY OF INFORMATION & BROADCASTING)

Dated: 24.10.2025

ADVISORY No. 43 of 2025

Sub: Discontinuation of acceptance of Circulation Verification request through email

It is hereby informed that the acceptance of new Circulation Verification applications through email shall be discontinued with effect from 1st November, 2025. The process of Circulation Verification through Desk Audit will resume on the Press Sewa Portal (www.presssewaportal.gov.in) with effect from 15th November, 2025.

Accordingly, no applications submitted via email on or after 1st November, 2025 shall be accepted.

This issues with the approval of the Press Registrar General of India.

24.10.25
(Rajith Chandran M.R.)
Deputy Press Registrar General
www.prgi.gov.in

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (సందేశం టైమ్స్): భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయం ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన ప్రకారం, సర్క్యులేషన్ వెరిఫికేషన్ కోసం ఈమెయిల్ ద్వారా దరఖాస్తులు ఇకపై స్వీకరించబడవు.ప్రకటనలో పేర్కొన్న ప్రకారం, 2025 నవంబర్ 1వ తేదీ నుండి ఈమెయిల్ ద్వారా కొత్త సర్క్యులేషన్ వెరిఫికేషన్ దరఖాస్తులను స్వీకరించడం నిలిపివేయబడుతుంది. ఇకపై ఈ ప్రక్రియను పూర్తిగా ప్రెస్ సేవా పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే నిర్వహిస్తారు.ఈ కొత్త విధానం 2025 నవంబర్ 15వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు. ఆ తేది నుండి డెస్క్ ఆడిట్ విధానం ప్రకారం సర్క్యులేషన్ ధృవీకరణ ప్రక్రియ కొనసాగుతుంది.ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆమోదంతో విడుదలైన ఈ ఆదేశాలపై డెప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ రాజిత్ చంద్రన్ ఎం.ఆర్. సంతకం చేశారు.ఇకపై ఈమెయిల్ ద్వారా పంపిన దరఖాస్తులను 2025 నవంబర్ 1 తర్వాత స్వీకరించబోమని స్పష్టంగా పేర్కొంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## పేదలకు అండగా ప్రభుత్వం: రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



సూర్యాపేట, అక్టోబర్ 28 (సందేశం టైమ్స్): సూర్యాపేట నియోజకవర్గంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గార్ల సహకారంతో మంజూరైన ఈ ఆర్థిక సహాయాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ లు పంపిణీ చేశారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్)లో నిర్వహించిన కార్యక్రమంలో రూ. 18 లక్షల 71 వేల విలువైన 35 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ ు "ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోంది" అని తెలిపారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం, పెద్ద సంఖ్యలో %ూూజ%లు మంజూరు చేయడం వంటి చర్యలు పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొన్నారు.

ఇప్పటి వరకు సూర్యాపేట నియోజకవర్గంలో 200కు పైగా %ూూజ%లు తమ ద్వారా మంజూరు చేయించామని తెలిపారు. ఈ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ విభాగం రోగులకు అందుబాటులోకి తేవాలి

## ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర




సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 28: సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో కొత్తగా నిర్మించిన క్రిటికల్ కేర్ విభాగం భవనం వెంటనే రోగులకు అందుబాటులో కి తెచ్చి నాణ్యమైన సేవలు అందించించాలని ఫోరమ్ ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో సమస్య ల ను తెలుసు కోవడానికి ఆసుపత్రి ని సందర్శించిన ఫోరమ్ బృందం సభ్యులతో మాట్లాడుతూ. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యవసర విభాగం రేకుల షెడ్డులో నడుస్తుందని. బెడ్ లు అనేకం ఇరిగి పోయి పాడై పోయాయాని అనేక బెడ్ ల పై బెడ్ షీట్ లు లేకుండా రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని.ఆసుపత్రి లో మరుగుదొడ్లు కూడా దుర్వసన తో. అపరిశుభ్రంగా ఉన్నాయని. రోగులకు మెనూ ప్రకారం ఆహారం, భోజనం అందటం లేదని. కనీసం మంచి నీటి సౌకర్యం కూడా ఆసుపత్రి లో లేదని రోగులు త్రాగు నీరు డబ్బులు చెల్లించి కొనుక్కుంటున్నారని. జిల్లా కు చెందిన మంత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గా ఆసుపత్రి లో సమస్య లు ఉండటం జిల్లా కు అవమాన కారం అని అన్నారు. ఇప్పటి కైనా జిల్లా మంత్రి ఉన్నత అధికారులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్మించిన క్రిటికల్ కేర్ విభాగం భవనం లో అన్ని వసతులతో పాటు ఎం ఆర్ ఐ, స్కానింగ్, మందుల కొరత లేకుండా మెరుగైన వైద్య సేవలు రోగులకు అందించి. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ని అభివృద్ధి పర్చాలని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమం లో రాజుమారుకుంది, డి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మధ్యలో కలెక్టర్... ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా అధికారి!"

**చదువే అభివృద్ధికి మూలం - తేజస్ నంద్ లాల్ పవార్**






సూర్యాపేట, అక్టోబర్ 28 (సందేశం టైమ్స్):

విద్యార్థులు అంటే ఇష్టం. చదువు అంటే అభిమానం. అదే మన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. ఎక్కడ పర్యటనకు వెళ్లినా ఆయనకు పాఠశాలలు తప్పనిసరి ఆపేదారే! విద్యార్థుల్ని చూసిన వెంటనే కలెక్టర్ నుంచి ఉపాధ్యాయుడిగా మారిపోతారు.

మంగళవారం ఆయన జాజిరెడ్డిగూడెం మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. 4వ, 5వ తరగతి విద్యార్థులను ఇంగ్లీష్ పాఠాలు చదివించి, తెలుగులో అర్థాలు అడిగి తెలుసుకున్నారు. గణితంలో సంకలనం, వ్యవకలనం, గుణాంకాలపై ప్రశ్నలు అడిగి విద్యార్థులే సమాధానాలు చెప్పేలా ప్రోత్సహించారు.

ఒక గురువులా ప్రతి విద్యార్థి నోట్‌బుక్స్ పరిశీలించిన కలెక్టర్ పవార్, పిల్లలు సరైన సమాధానాలు చెప్పడం, చక్కగా రాయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభకు ఫిదా అయిన ఆయన వారిని బహుమతులు అందజేశారు.

"ఉపాధ్యాయులంటే ఇలా ఉండాలి! విద్యార్థులు బాగా చదవడం అంటే ఉపాధ్యాయుల బోధనే కారణం. ఇలాగే బోధిస్తూ మంచి పేరు తెచ్చుకోండి," అని ఉపాధ్యాయులు ధర్మయ్య, నీరజ, సుధారాణి, వెంకన్నలను ప్రశంసించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ం

"చదువే అభివృద్ధికి పునాది. ప్రతి విద్యార్థి కింది తరగతుల నుండే చదవడం, రాయడం నేర్చుకోవాలి. గణితం, ఇంగ్లీష్‌పై పట్టు సాధిస్తే ఉన్నత స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు," అని అన్నారు.

ప్రతి పాఠశాల సందర్శనలో విద్యార్థుల అభ్యసన స్థాయిని స్వయంగా పరిశీలిస్తూ, ఉపాధ్యాయులు బోధనను మరింత సులభంగా, ఆసక్తికరంగా చేయాలని సూచిస్తున్నారు. బాగా చదివే విద్యార్థులను ప్రశంసిస్తూ, నోట్‌బుక్స్, పెన్నులు అందజేసి ప్రోత్సహిస్తున్నారు.

ఈ సందర్శనలో కలెక్టర్‌తో పాటు డీఎస్ఓ మోహన్ బాబు, డీఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ధర్మయ్య, ఉపాధ్యాయినులు నీరజ, సుధారాణి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి :అక్టోబర్ 28 ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం ఆలయంలో ఎల్లమ్మకు వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ఎల్లమ్మ ఆలయంలో పుష్పార్చన కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజన బృందం ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు మార్మోగించారు. ప్రతి మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# సుపరిపాలనతో ప్రజలకు సేవ చేయాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






సూర్యాపేట, అక్టోబర్ 28 (సందేశం టైమ్స్): ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సరియైన రీతిలో ప్రజలకు చేరేలా అధికారులు పారదర్శకతతో, బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన వారిని మాత్రమే గుర్తించి, నియమ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు.

విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ క్షేత్రస్థాయిలో అధికారులు విధి నిర్వహణలో చేసిన తప్పులు, లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు వంటి అంశాలను లోతుగా విచారించి కఠిన చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. అధికారులు నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 14432 గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు.తదుపరి కలెక్టర్ విజిలెన్స్ పోస్టర్‌ను ఆవిష్కరించి, అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామరావు, విజిలెన్స్ అధికారులు దశరథ, రాంబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 48 గంటల వర్షాలు

## ధాన్యం రక్షణకు కలెక్టర్ ఆదేశాలు





సూర్యాపేట, అక్టోబర్ 28 (సందేశం టైమ్స్): జిల్లాలో వచ్చే 48 గంటలపాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యపు రాశులపై టార్పాలిన్ పట్టాలు కప్పేలా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం, అలాగే ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఉన్న అర్వపల్లి, వేల్పుచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "మెంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రైతులు ఈ సమయంలో వరి కోతకు వెళ్లకుండా సహకరించాలి. ఇప్పటికే కేంద్రాలకు చేరిన ధాన్యపు రాశులను టార్పాలిన్‌తో కప్పి రక్షించాలి" అని సూచించారు. కలెక్టర్ వెంట డి.ఎస్.ఓ. మోహన్ బాబు, డి.ఎం. రాము, తహసీల్దార్ శ్రీకాంత్, ఏ.ఎస్.ఓ. శ్రీనివాస్ రెడ్డి, ఆర్.ఐ. శ్రీకాంత్ రెడ్డి, ఏ.ఓ. గణేష్, ఏ.ఈ.ఓ. సత్యం, ఏ.పి.ఎం. రాంబాబు, సెంటర్ ఇన్‌చార్జి విజయ తదితర అధికారులు పాల్గొన్నారు.

# దాచాలంటే కుదరదు




అమరావతిఅక్టోబరు28 (సందేశం టైమ్స్):రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల సమాచారంపై ఉన్నత విద్యామండలి కీలక ఆదేశాలు జారీ చేసింది. జాతీయ విద్యా విధానంలో భాగంగా యూజీసీ ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాలను అనుసరించి ఈ ఆదేశాలు ఇచ్చింది. ఇకపై ప్రతి యూనివర్సిటీ, అన్ని ఉన్నత విద్యా సంస్థలు తమ సమాచారాన్ని తప్పనిసరిగా ఆ సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని స్పష్టం చేసింది. ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని తెలిపింది. ఈ నెల 31 నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాల ప్రకారం ఆయా విద్యా సంస్థలకు సంబంధించిన సమాచారం మొత్తం వెబ్‌సైట్‌లో పొందుపరచాలి. అడ్మిషన్లు, ఫీజులు, ఫ్యాకల్టీ, మౌలిక సదుపాయాలు, ఉన్నత విద్యా సంస్థ ఆర్థిక పరిస్థితి ఇలా అన్ని వివరాలను ప్రజలు, విద్యార్థులు చూసి తెలుసుకునేందుకు వీలుగా.. వారికి అర్థమయ్యేలా పేర్కొనాలి. ప్రస్తుతం ప్రైవేటు విద్యా సంస్థలు తమ సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నాయి. ప్రతి విషయానికీ విద్యార్థులు ఆయా సంస్థల అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. పైగా ఏ కాలేజీ ఎలాంటి స్థితిలో ఉందో తెలుసుకునే సమాచారం కూడా విద్యార్థులకు అందుబాటులో ఉండటం లేదు. ఫలితంగా అడ్మిషన్ తీసుకునే సమయంలో విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో యూజీసీ ఆదేశాలను అనుసరించి సమగ్ర సమాచారాన్ని వెబ్‌సైట్‌లో ఉంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి స్పష్టం చేసింది. విద్యా సంస్థ చిరునామా, ఆ సంస్థకు అఫిలియేషన్ ఎవరు ఇచ్చారు?, సంస్థ గవర్నింగ్ బాడీ, వీసీ, ప్రిన్సిపాల్, హెచ్‌వోడీలు, డైరెక్టర్లు, హెచ్‌ఆర్, ఫైనాన్స్ వివరాలు అందుబాటులో ఉంచాలి.

# అంత్యక్రియలకు వచ్చి.. ప్రమాదం బారిన



జలదంకి, అక్టోబరు28 (సందేశం టైమ్స్): కర్నూలు బస్సు ప్రమాదంలో మృతి చెందిన ఒకే కుటుంబంలోని గోళ్ల రమేశ్, అనూష, వీరి బిడ్డలు శశాంత్, మన్వితల అంత్యక్రియలు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గోళ్లవారిపల్లెలో జరిగాయి. అయితే, ఈ కార్యక్రమంలో పాల్గొని తిరుగుముఖం పట్టిన మృతుల బంధువులు ప్రమాదం బారిన పడ్డారు. విజయవాడకు చెందిన గోళ్ల కృష్ణచైతన్య, సుంచు సుమలత, పులిపాటి నాగమౌనిక, నల్లబోతు భానుప్రియ, డ్రైవర్ వర్రి శ్రీనివాస్‌లు ఈ అంత్యక్రియల్లో పాల్గొని కారులో తిరుగుముఖం పట్టారు. కావలి వైపు వస్తుండగా చినక్రాక, హనుమకొండపాలెం గ్రామాల మధ్య కారు ముందు టైరు పంక్చర్ అయింది. దీంతో వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టు గోడను ఢీకొట్టింది. కారు ముందు భాగం దెబ్బతినగా కారులో ఉన్న ఐదుగురికీ గాయాలయ్యాయి. సమీపంలోని వాహనదారులు వెంటనే స్పందించి గాయపడిన ఐదుగురిని 108 వాహనంలో కావలి ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వారు విజయవాడ వెళ్లారు.

# పట్టుమని 15 మంది లేరే...




**రాష్ట్రంలో 12,912 ఏకోపాధ్యాయ స్కూళ్లు**
**మొత్తం పాఠశాలల్లో సగటున 138 మంది**
**2024-25 యూడైస్ నివేదికలో వెల్లడి**
**జగన్ పాలనలో జీవో 117తో విలీన ప్రక్రియ**
**దీంతో ప్రైవేటు బాట పట్టిన విద్యార్థులు**

(అమరావతి-అక్టోబరు28 (సందేశం టైమ్స్):రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగింది. వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి 7 వేలలోపు పాఠశాలలు మాత్రమే ఒకే టీచర్‌తో నడిచాయి. 2024-25 విద్యా సంవత్సరం నాటికి ఆ సంఖ్య 12,912కు చేరింది. ఆ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరంలో 1,97,113 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. అంటే సగటున ఒక్కో బడిలో ఉన్నది కేవలం 15 మంది. అదే రాష్ట్రం మొత్తం పరిశీలిస్తే 61,317 పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో 84.54 లక్షల మంది విద్యార్థులు 1 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్నారు. అంటే సగటున ఒక్కో పాఠశాల లేదా జూనియర్ కాలేజీలో 137.88 మంది ఉన్నారు. రాష్ట్ర సగటు 138 అయితే.. ఒకే టీచర్ ఉన్న పాఠశాలలో కేవలం 15 మంది విద్యార్థులే ఉన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన యూడైస్ నివేదికను కేంద్ర విద్యా శాఖ ఇటీవల విడుదల చేసింది. 2024-25లో ఒక్క పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. పది మంది లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9.8 శాతం, 11 నుంచి 20 మంది ఉన్నవి 12.9 శాతం, 21 నుంచి 30 మంది ఉన్నవి 15.8 శాతం, 101 నుంచి 200 మంది ఉన్నవి 13.7 శాతం, 500 మందిపైగా ఉన్నవి 6.2 శాతం పాఠశాలలు ఉన్నాయి. రాష్ట్రంలో పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో మొత్తం 3,42,721 మంది టీచర్లు ఉన్నారు.

# మిర్చి యార్డుకు సెలవులు



అక్టోబరు28 (సందేశం టైమ్స్):తుపాను ప్రభావం దృష్ట్యా ముందు జాగ్రత్తగా ఈ నెల 28, 29 తేదీ (మంగళ, బుధవారం)ల్లో గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (మిర్చియార్డు)కి సెలవులు ప్రకటించినట్లు జీఏఎంసీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. తుఫాను కారణంగా జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దక్షిణ మధ్య రైల్వే, ఈస్టు కోస్టు రైల్వే జోన్‌లు పలు రైళ్లను రద్దు చేశాయి. సోమవారమే కొన్ని రైళ్లను రద్దు చేస్తున్నట్లు తొలుత ప్రకటించినప్పటికీ సాయంత్రానికి వాటిల్లో కొన్నింటిని పునరుద్ధరించారు. రైళ్ల రద్దు దృష్ట్యా గుంటూరు రైల్వేస్టేషన్‌లో హెల్ప్‌డెస్కుని ఏర్పాటు చేశారు.

# ఉప్పాడ తీరం అల్లకల్లోలం



కాకినాడ,అక్టోబరు28 (సందేశం టైమ్స్): మొంథా తుఫాను ప్రభావంతో కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురుగాలుల తీవ్రత పెరిగింది. కాకినాడలో హైఅలర్ట్ ప్రకటించారు. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉండడంతో కాకినాడ పోర్టులో ఏడో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 2014లో హుద్‌హుద్ తుఫాను తర్వాత ఇక్కడ ఏడో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేయడం ఇదే తొలిసారి. పోర్టులో కార్గో ఎగుమతి, దిగుమతులు నిలిపివేశారు. 16 నౌకలను బెర్తల నుంచి సముద్రంలోకి తరలించారు. ఉప్పాడ వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారింది. బీచ్ రోడ్డును భారీగా అలలు తాకాయి. కోత నివారణకు అడ్డంగా నిర్మించిన బండరాళ్లు సైతం కదిలించాయి. తుఫాను ప్రభావం కాకినాడ జిల్లాలో 12 మండలాల్లో అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. 12 మండలాల పరిధిలో 67 గ్రామాల్లో నష్టం ఎక్కువగా ఉంటుందని అంచనా. 269 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. తీరప్రాంత మండలాల్లో ఉంటున్న 9,500 మందిని పునరావాస శిబిరాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నారు. తుఫాను తీరం దాటే సమయంలోను, ఆ తర్వాత పెనుగాలుల తీవ్రతకు 2 వేల విద్యుత్ స్తంభాలు నేలకొరిగే అవకాశం ఉన్నట్లు ట్రాన్స్‌కో అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం 3 వేల స్తంభాలను తెప్పించారు. రాయలసీమ నుంచి విద్యుత్ లైన్‌మెన్లు, సిబ్బంది కలిపి వెయ్యిమందిని జిల్లాకు తరలించారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా వర్షాలు, ఈదురుగాలుల తీవ్రత పెరగడంతో అనేకచోట్ల పంటలు నేలకొరిగాయి. ఇప్పటివరకు జిల్లాలో 2,295 హెక్టార్లలో వరి పంట దెబ్బతిన్నట్లు అధికారుల ప్రాథమిక అంచనా. కాకినాడ రూరల్‌లోని సూర్యారావుపేట పరిధిలోని పర్రకాలువ వంతెన దాటుతూ ఆరో తరగతి విద్యార్థి సాయిచరణ్ గల్లంతయ్యాడు. మొత్తం 3.35 లక్షల మందిని తుఫాన్ ప్రభావిత ప్రజలుగా గుర్తించారు. 200 మంది గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. 142 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించారు. కొత్తపల్లి మండలం ఉప్పాడలోని సుబ్బంపేట వద్ద తీరాన్ని జనసేన నేతలతో కలిసి కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ పరిశీలించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు కూడా ఆయన వెంట ఉన్నాయి. కాకినాడ రూరల్ మండలం హార్బరుపేటలో మత్స్యకారులను పునరావాస కేంద్రాలకు వెళ్లాలని స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ అప్రమత్తం చేశారు. జోరువానలోను ఆయన మత్స్యకార గ్రామాల్లో పర్యటించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కూడా మత్స్యకార గ్రామాల్లో తిరిగి అందరినీ అప్రమత్తం చేశారు.

# దాడి చేసిన వారిని అరెస్టు చేయాలంటూ ధర్నా



రామచంద్రపురం అక్టోబరు28 (సందేశం టైమ్స్): రామచంద్రపురం ఆర్‌టిసి డిపోకు చెందిన కండక్టర్ కె. మంగేశ్వరరావుపై దాడి చేసిన దుండగులను అరెస్టు చేయాలంటూ ధర్నా జరిగింది. స్థానిక డిపో వద్ద ఆర్‌టిసి యూనియన్ల జెఏసి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో విధి నిర్వహణలో ఉన్న కండక్టర్‌పై దాడి చేసిన తుట్టపు భూషణం, అతని తల్లి తుట్టపు అన్నపూర్ణ, అడ్డాల ఆదినారాయణలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ దాడిలో గాయపడిన కండక్టర్ కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. దాడి ఘటనపై అంగర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన దుండగులను దాడి చేసిన వారిని అరెస్టు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ కెఎస్‌పి.రావు, ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ వివిఎల్.నారాయణ, నేషనల్ యూనిటీ అసోసియేషన్ సెక్రటరీ ముత్యాలరావు, వర్కర్స్ యూనియన్ ప్రతినిధి జివిఎస్.రాజు, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్దు పాల్గొన్నారు.

# దేశభక్తిని పెంపొందించేలా చర్యలు



అక్టోబరు28 (సందేశం టైమ్స్):రావులపాలెం విద్యార్థి దశ నుంచే విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేలా కృషి జరగాలని డిఇఒ స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా చీఫ్ కమిషనర్ డాక్టర్ షేక్ సలీంబాషా పిలుపునిచ్చారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కౌట్ మాస్టర్స్ శిక్షణా శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించడానికి బాల భట ఉద్యమాన్ని ఉధృతం చేయాలన్నారు. పిఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్ అండ్ గైడ్స్‌ను బలోపేతం చేసేందుకు సమగ్ర శిక్షా ద్వారా ఏటా నిధులు మంజూరవుతున్నట్లు తెలిపారు. దేశ రక్షణలో స్కౌట్ అండ్ గైడ్స్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ట్రైనింగ్ పొందిన ప్రతి స్కౌట్ టీచర్ క్షేత్ర స్థాయిలో స్కౌట్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ పి.రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి 77 మంది స్కౌట్ టీచర్లు ఈ నెల 23 నుంచి ట్రైనింగ్ పొందుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బేసిక్, అడ్వాన్స్ లీడర్ ఆఫ్ కోర్స్ డివిఎల్.నారాయణ, బి.శివనాగిరెడ్డి, తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల స్కౌట్ అండ్ గైడ్ సెక్రటరీలు జె.రాజ్‌కుమార్, ఎంవివి.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ బి.కల్పన, ఎంఇఒ బి.శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బొండాడ డ్రెయిన్‌లో అవరోధాల తొలగింపు




అక్టోబరు28 (సందేశం టైమ్స్):రాబోయే మూడు రోజులు మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో స్థానిక ఎంఎల్ఎ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు ఆదేశాల మేరకు బొండాడ డ్రెయిన్‌లో అవరోధాల తొలగింపు కార్యక్రమంలో మురుగు పారుదల శాఖ సిబ్బంది నిమగమయ్యారు. మండలంలోని వాండ్రం వద్ద బొండాడ డ్రెయిన్‌లో గుర్రపుడెక్క, తూడు ఎక్కువై మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా మారడంతో డ్రెయినేజీ జెఇ సోమిశెట్టి జయ ప్రకాష్ ఆధ్వర్యాన సిబ్బంది వాటిని తొలగించారు.

# భయం గుప్పెట్లో అన్నదాత



విజయనగరం ప్రతినిధి అక్టోబరు28 (సందేశం టైమ్స్):తుపాను రాకతో అన్నదాత కంట తీవ్ర కలవరం నెలకొంది. ఇప్పటికే అధిక వర్షాల కారణంగా మొక్కజొన్న, పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది. మునుపెన్నడూ లేనంతగా ఈసారి వరి ఆశాజనకంగా ఉన్నప్పటికీ, మొంథా తుపాను తీవ్రంగా విరుచుకుపడితే వరి రైతులు కూడా భారీ నష్టాన్ని చవిచూసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుంచీ వర్షాలు పడుతుండటంతో రైతులు ఒకింత ఆశాభావంతో ఉండేవారు. జూన్‌లో నారు పోత, జులై నుంచి నాట్లు మొదలయ్యాయి. విజయనగరం జిల్లాలో ఈ ఏడాది వరి సాధారణ విస్తీర్ణం 2,28,035 కాగా, 2,56,700 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో వరి సాధారణ విస్తీర్ణం 1,76,356 ఎకరాలు కాగా, 1,79,500 ఎకరాల మేర నాట్లు పడ్డాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభం నుంచీ పుష్కలంగా వర్షాలు కురవడం వల్ల లక్ష్యానికి మించి నాట్లు పడ్డాయి. దీనికి ముందే మొక్కజొన్న విజయనగరం జిల్లాలో 24,947 ఎకరాల్లో, మన్యం జిల్లాలో 15,029 ఎకరాల్లో, పత్తి విజయనగరం జిల్లాలో 5,818 ఎకరాల్లో, మన్యం జిల్లాలో 16,706 ఎకరాల్లో సాగయ్యాయి. ఈ రెండు పంటలూ కోతదశలో ఉన్నాయి. అధిక వర్షాలు మొక్కజొన్న, పత్తి పంటలపై తీవ్ర ప్రభావం చూపాయి. ముఖ్యంగా పొలాల్లో నీరు నిల్వ ఉండిపోవడం, కలుపు తీయడానికి సైతం అవకాశం ఇవ్వకపోవడం, ఎండబెట్టుకోవడానికి కూడా వెసులుబాటు లేకపోవడం వంటి కారణాలతో దాదాపు 60 శాతం దిగుబడి తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలి నుంచీ వర్షాలు సహకరించడంతో వరి ఒకింత ఏపుగా పెరిగింది. ప్రస్తుతం వెన్నుపొడిచే దశలో 90 శాతం వరిచేను ఉంది. మిగిలింది కూడా పొట్టదశలో ఉంది. నీటికి కూడా ఢోకా లేకపోవడం వల్ల ఈసారి గతం కన్నా మెరుగైన దిగుబడి వస్తుందన్న ఆశాభావంతో రైతులు ఉన్నారు. కానీ, ప్రస్తుతం మొంథా తుపాను కలవరపాటుకు గురిచేస్తోంది. విజయనగరం జిల్లాలో సీజన్ ప్రారంభం (జూన్ నెల) నుంచి ఇప్పటి వరకు 83 రోజులపాటు వర్షం కురిసింది. దాదాపు 15 మి.మీ అధిక వర్షపాతం నమోదైంది. మన్యం జిల్లాలో ఇంకా ఎక్కువ రోజులు వర్షపాతం నమోదైంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే చెరువులు, జలాశయాలు నిండివున్నాయి. పంట పొలాలలో కూడా నీరు చేరి ఉంది. నీరు ఇలాగే ఉంటే కోతకు కూడా ఇబ్బంది కలుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో మరింతగా వర్షం పడితే చెరువులు, పొలాల గట్లకు గండిపడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. మరోవైపు గాలులు కూడా భీకరంగా వీస్తుండడంతో చేను నేలకొరిగితే పంట నేలపాలు అయినట్టేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న అలా నష్టం జరిగితే%. వరి పంటకు చివరి దశలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొంటున్నాయంటూ రైతులు భయం% భయంతో ఉన్నారు.

# కోతకు గురైన చింతపల్లి తీరం



పూసపాటిరేగ అక్టోబరు28 (సందేశం టైమ్స్): మొంథా తుపాను ప్రభావంతో తీర ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షాలు ప్రారంభమయ్యాయి. సముద్రం అల్లకల్లోలంగా మారి ఎగసిపడుతోంది. దాంతో చింతపల్లి తీరం వద్ద సముద్రం ఒడ్డు భారీగా కోతకు గురైంది. ఈ పరిణామంపై అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మెరైన్ పోలీసులు గస్తీ కాస్తున్నారు. మత్స్యకారులు సముద్రం వద్దకు వెళ్లకూడదని, అధికారులు అనుమతి ఇచ్చే వరకు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు.

పలు పునరావాస కేంద్రాల తనిఖీ

మండలంలోని సముద్రతీర ప్రాంతంలో సోమవారం మొంథా తుపాను జిల్లా ప్రత్యేకాధికారి రవి సుభాష్ పర్యటించారు. ముందుగా కోనాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్స్యకారుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. మత్స్యకారులతో మాట్లాడి వారికి కల్పించిన సదుపాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. కోనాడలో ఎమ్మెల్యే నాగమాధవి ప్రత్యేకాధికారిని కలిసి చర్చించారు. తీరంలోని సమస్యలను ఆమె వివరించారు. అనంతరం చింతపల్లి మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. అక్కడి ఏర్పాట్లను తనిఖీ చేశారు. రేషన్ సరుకులకు ఇబ్బంది రాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు అందజేయాలని ఆదేశించారు.

# రక్త దానం చేయండి: డీఎస్పీ



ఆళ్లగడ్డ, అక్టోబరు28 (సందేశం టైమ్స్): ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ అన్నారు. స్థానిక మహాలక్ష్మి ఫంక్షన హాల్‌లో పోలీసు అమర వీరుల వారోత్సవాల సందర్భంగా టౌన సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ ప్రమోద్ ప్రారంభించి మాట్లాడారు. పోలీసు అమర వీరుల త్యాగాలు మరవ లేనివన్నారు. ముందుగా డీఎస్పీ ప్రమోద్ రక్త దానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్, సబ్‌డివిజన లోని ఎస్‌ఐలు, పోలీసులు, యువకులు రక్తదానం చేశారు. రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేసిన స్టేట్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందికి ఆళ్లగడ్డ పోలీసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిరుపతి జిల్లాలో ఆరెంజ్ అలర్ట్



తిరుపతిఅక్టోబరు28 (సందేశం టైమ్స్):'మొంథా' తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మంగళవారం జిల్లాకు భారీ వర్ష సూచన చేసింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. సెలవులు పెట్టిన ఉద్యోగులు, అధికారులు జిల్లాలో అందుబాటులో ఉంటే.. సెలవులను రద్దు చేసుకుని విధుల్లో చేరాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఆయన రెవెన్యూ, పోలీసు, ఫైర్, వైద్యారోగ్య, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, వ్యవసాయ వంటి కీలక శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. సంబంధిత శాఖల క్షేత్రస్థాయి ఉద్యోగులు 24 గంటలూ కార్యక్షేత్రంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. క్వారీల్లో బ్లాస్టింగ్ పనులు ఆపేసి.. అక్కడ వినియోగించే ఎక్స్‌కవేటర్లు, టిప్పర్లు సిబ్బందితో పాటు జిల్లా యంత్రాంగానికి అందుబాటులో ఉంచాలన్నారు. ఇక, కోట, వాకాడు, చిల్లకూరు మండలాల్లోని సముద్ర తీర ప్రాంతంలో బీచ్‌ల వద్దకు పర్యాటకుల రాకపోకలను బుధవారం వరకూ నిషేధించారు. ఈ మూడుచోట్ల సముద్రంలో అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతుండడంతో ముందుజాగ్రత్తగా పర్యాటకులను అనుమతించడం లేదు. జిల్లాలోని అన్ని జలపాతాల వద్దకూ బుధవారం వరకు రావొద్దంటూ పర్యాటకులకు అధికారులు సూచించారు. ఇప్పటికే సోమవారం నుంచి బుధవారం వరకూ మూడు రోజుల పాటు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన సంగతి తెలిసిందే. తుఫాను హెచ్చరికల తీవ్రత దృష్ట్యా కలెక్టరేట్, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, గూడూరు ఆర్డీవో కార్యాలయాలతో పాటు అన్ని మున్సిపల్.. తహసిల్దారు కార్యాలయాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ఇవి 24 గంటలూ పనిచేయనున్నాయి. సమస్యలపై ప్రజలు కంట్రోల్ రూమ్‌లకు సమాచారం ఇస్తే.. పరిస్థితికి అనుగుణంగా వారు స్పందిస్తారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి నేరుగా ఫిర్యాదులు, సాయం కోసం అభ్యర్థనలు చేయడానికి, అత్యవసర సమాచారం ఇవ్వడానికి టోల్ ఫ్రీ నెంబర్ కూడా ప్రకటించారు.

# సీఎంఆర్ఎఫతో ఆరోగ్య భరోసా



ఒంగోలు కార్పొరేషన్,అక్టోబరు28 (సందేశం టైమ్స్):ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆరోగ్య భరోసా లభిస్తుందని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ తెలిపారు. ఒంగోలులోని పార్టీ కార్యాలయంలో 52 మంది లబ్ధిదారులకు రూ. 60. 99 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందన్నారు. పేద, మధ్య తరగతివారు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడకుండా వారి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందజేస్తున్న నగదు లబ్ధిదారులకు సహాయపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు బండారు మదన్, మహిళ అధ్యక్షురాలు పెద్దిశెట్టి వరలక్ష్మి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కర్బూజ పంటను పరిశీలించిన అధికారులు



గాండ్లపెంటఅక్టోబరు28 (సందేశం టైమ్స్):మండలంలో రైతులు సాగుచేసిన కర్బూజ పంట పొలాలను ఉద్యానశాఖాధికారులు సోమవారం పరిశీలించారు. మండల వ్యాప్తంగా సాగుచేసిన పలువురు రైతులకు కర్బూజ కన్నీరు మిగిల్చింది. 'కన్నీళ్లు మిగిల్చిన కర్బూజ' అనే శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీనిపై స్పందించిన ఉద్యానశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి మండలంలో కర్బూజ సాగు చేసిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొట్టపల్లిలో రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజనలో సాగు చేసిన కర్బూజ పంటకు వాతావరణం అనుకూలించలేదని, దీంతో పంటకు తెగుళ్ల సోకాయన్నారు. కర్బూజ సాగులో రైతులు మెలుకువలు పాటించాలని, ఉద్యానశాఖ అధికారులను సంప్రదిస్తే వాటిపై సలహాలు సూచనలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజేష్, ఎంపీఈఓ ఫిరోజ్, రైతులు రవీంద్రారెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు తీర్చేదెవరు..!



తొండూరు (కడప) అక్టోబరు28 (సందేశం టైమ్స్): ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రకృతి ఒక వైపు పగపట్టి ముంచుతోంది. వ్యాపారులు ధరలు లేక పంటను కొనుగోలు చేసేందుకు ముందుకురాలేదు. ప్రభుత్వం ఆదుకోక, కల్లబల్లి మాటలు చెబుతూ కాలయాపన చేస్తుందని పలు గ్రామ ఉల్లి రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రైతులు ధర్నకు దిగారు. మండల పరిధిలోని గంగనపల్లె, భద్రంపల్లె రైతులు ఈరోజు స్థానిక తహసీల్దార్ బి రామచంద్రుడుతో మాట్లాడుతూ మాకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులతో మాట్లాడండి అయ్యా అంటూ వారు ఆయనను కోరారు. వర్షంతో పూర్తిగా దెబ్బతినడంతో ప్రభుత్వం మమ్మల్ని తక్షణమే ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ % రైతులకు జరిగిన పంట నష్టాన్ని అంచనావేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామన్నారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు.

# రోడ్డును బాగుచేయాలంటూ . సిపిఎం నిరసన




ముసునూరు (ఏలూరు) అక్టోబరు28 (సందేశం టైమ్స్):నూజివీడు నుండి సింహాద్రిపురం మీదుగా ఏలూరు వెళ్లే ప్రధాన రహదారి గత అనేక సంవత్సరాల నుండి, పెద్ద పెద్ద గోతులతో పాడైపోయి చాలా అధ్వానంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వ పట్టించుకోలేదు, కనీసం ఇప్పుడొచ్చిన కూటమి ప్రభుత్వం కూడా సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న ఈ రోడ్డు నిర్మాణానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ జి రాజు అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని సింహాద్రిపురం గ్రామం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దపెద్ద గోతులు వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జి రాజు మాట్లాడుతూ %. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఈ రోడ్డు ను పరిశీలించి, రోడ్డు నిర్మాణం కోసం నూతన రోడ్డు నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలోని రహదారులన్నీ నిర్మాణం చేపడతామని చెప్పిన కూటమి నాయకులు ఎన్నికల లో అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉందని అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన నూజివీడు నుండి సింహాద్రిపురం మీదుగా జిల్లా కేంద్రానికి ఏలూరు వెళ్లే రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే, గ్రామంలోని ప్రజలందరినీ సమీకరించి, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాస్, సిపిఎం నాయకులు సిపాహీ శ్రీనివాస్, కంచర్ల రమేష్, కంచర్ల దుర్గారావు వీరన్న, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సన్నాలకు బోనస్ సున్నా..



మంచిర్యాల, అక్టోబరు28 (సందేశం టైమ్స్): అధికారంలోకి వస్తే మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ మాట తప్పింది. రబీ సీజన్(2024-25)లో వడ్లు అమ్మగా, ఎప్పుడెప్పుడు డబ్బులిస్తారోనంటూ రైతాంగం ఆశగా ఎదురు చూస్తూ వచ్చింది. ప్రస్తుతం ఖరీఫ్(వానకాలం) సీజన్ కొనుగోళ్లకు సిద్ధమవుతుండగా, సర్కారు స్పందించకపోవడంపై మండిపడుతున్నది.మంచిర్యాల జిల్లాలో రబీ సీజన్‌లో 34,004 మంది రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో 1,97,590 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విక్రయించారు. వీరిలో 1041 మంది రైతులు 6,925 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం పండించి కొనుగోలు కేంద్రాల్లో అమ్మారు. నిర్మల్ జిల్లాలో రబీ సీజన్‌లో 42,032 మంది రైతులు 1,80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయించగా, 4,483 మంది రైతులు 25వేల మెట్రిక్ టన్నుల సన్నధాన్యం అమ్మారు. ఇక ఆసిఫాబాద్ జిల్లాలో 2,611 మంది రైతులు 11,390 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మగా, 1290 మంది రైతులు 5800 మెట్రిక్ టన్నుల సన్నధాన్యాన్ని విక్రయించారు.దొడ్డు ధాన్యం విక్రయించిన రైతులతో పాటే సన్నధాన్యం విక్రయించిన రైతులకు మద్దతుధర పైసలు ఖాతాల్లో పడ్డాయి. కానీ, సన్నధాన్యం రైతులకు క్వింటాపై ఇస్తామన్న రూ.500 అదనపు బోనస్ మాత్రం ఖాతాల్లో జమకాలేదు. మంచిర్యాల జిల్లాలో రూ.3.46 కోట్లు, నిర్మల్ జిల్లాలో రూ.12.81 కోట్లు, ఆసిఫాబాద్ జిల్లాలో రూ.2.9 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 6,814 మంది రైతులకు రూ.19.17 కోట్లు సర్కార్ బాకీ పడింది. రబీ సీజన్ ముగిసి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటి దాకా బోనస్ ఊసే లేకపోవడంపై రైతన్నలు పెదవి విరుస్తున్నారు.

కాంగ్రెస్ అంటేనే మండిపడుతున్న రైతులు..

కాంగ్రెస్ సర్కారు వచ్చాక రైతులకిచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని రైతులు మం డిపడుతున్నారు. ఏ గ్రామంలోనూ 100 శాతం రుణమాఫీ కాలేదు. రైతుబంధు కొందిరికి ఇచ్చి, కొందరికి ఇవ్వలేదు. యూరియా సరఫరా చేయలేక చేతులత్తేసింది. దీంతో సెంటర్ల ముందు గంటల తరబడి క్యూలైన్లు, కొట్లాట చేయాల్సి వచ్చింది. రోజుల తరబడి తిరిగినా ఒక్క బస్తా యూరియా దొరకడమే గగనమైపోయింది. చివరకు అమ్ముకున్న ధాన్యానికి ఇస్తామన్న బోనస్ కూడా ఇవ్వలేకపోతున్నదంటూ రైతులు మండిపడుతున్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ కలేనా!

**ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఏండ్లు గడిచినా అందని ప్రయోజనాలు**

**ఒక్క ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే 1600 మంది రిటైర్డ్ ఎంప్లాయీస్**

**వారి సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్**

**ఒక్కో వ్యక్తికి సుమారు రూ.60 లక్షల చొప్పున మొత్తం రూ.100 కోట్లు పెండింగ్**

**ఇప్పటికే మృతి చెందిన 17 మంది**

**వారి కుటుంబ సభ్యులకు సైతం అందని సొమ్ము**



నల్లగొండ, అక్టోబరు28 (సందేశం టైమ్స్): నల్లగొండ జిల్లాలోని పులిచర్ల జడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన చిలువేరు సత్యనారాయణ గతేడాది అక్టోబర్ 24న ఉద్యోగ విరమణ చేశారు. తన ఇద్దరి కూతుర్లలో ఒక కూతురి పెండ్లి చేసిన ఆయన.. మరో కూతురి వివాహం రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో చేయవచ్చని అనుకున్నారు. అయితే ఆరు నెలలై నా ప్రభుత్వం బెనిఫిట్స్ ఇవ్వకపోవటంతో అటు కూతురు పెండ్లి చేయలేక..ఇటు కట్టాల్సిన ఈఎమ్ఐలు చెల్లించలేక ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. ఇప్పటికీ ఆయన జాడ లేదని, కుటుంబ సభ్యులు, సహచరుల ఆవేదన.%యాదాద్రి భువనగిరికి చెందిన దేవానంద్ అనే సబ్‌రిజిస్ట్రార్ ఆగస్టులో ఉద్యోగ విరమణ చేశారు. తనకు వచ్చే లక్షన్నర జీతంలో రూ.60వేలు మాత్రమే పెన్షన్‌గా రావటంతో ఈఎంఐలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న ఆయన రెండు రోజుల క్రితమే కాలం చేశాడు. ఇది ఒకరిద్దరు రిటైర్డ్ ఉద్యోగుల సమస్య కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలల కాలంలో ఉమ్మడి జిల్లాలో సుమారు 1600 మంది ఉద్యోగ విరమణ చేయగా వారికి ఇప్పటి వరకు రావాల్సిన బెనిఫిట్స్ ప్రభుత్వం ఇవ్వకపోవటంతో 63 ఏం డ్ల వయసులో ఏం చేయలో..ఎవరికి చెప్పుకోవాలో తెలియక రోడ్డెక్కుతున్నారు. తాజాగా మరోసారి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు వచ్చి తమకు బెనిఫిట్స్ ఇవ్వాలంటూ ధర్నా చేసి అదనపు కలెక్టర్ వినతి పత్రం అందచేశారు.

ఒక్కో వ్యక్తికి సగటున రూ.60 లక్షలు..ఉద్యోగ విరమణ చేసిన ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద సగటున రూ.60 లక్షలు రావాల్సి ఉంటుంది. గ్రాట్యుటీతో పాటు కమ్యుటేషన్, జీపీఎఫ్, జీఐఎస్, టీఎస్‌జీఎల్ఐ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌తోపాటు 2020లో రావాల్సిన పీఆర్‌సీ 12 వాయిదాల్లో ఇస్తామని చెప్పిన సర్కార్ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా, ఉద్యోగ విరమణ చేశాక ఇస్తామని చెప్పి, అది కూడా పెండింగ్‌లో పెట్టడం తో రిటైరైన ఉద్యోగుల పరిస్థితి ఆగ మ్య గోచరంగా మారింది. అయితే జిల్లాలో మొత్తం సమారు1600 మంది రిటైర్డ్ ఉద్యోగులు ఉండగా వారిలో ఇప్పటికే 17 మంది చనిపోయారు. అయితే వారి కుటుంబాలకు కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకపోవడం గమనార్హం.

# అసంపూర్తిగా గిరిజన గురుకులాలు!

హైదరాబాద్,అక్టోబరు28 (సందేశం టైమ్స్):అధికారుల నిర్లక్ష్యంతో గిరిజన గురుకులాల భవనాల నిర్మాణం పూర్తి కావడం లేదు. 18 నెలల్లో పూర్తి కావాల్సిన పనులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయి. నిధులు ఉన్నా సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఏటా 7 శాతం ఎస్ఎస్ఆర్ ధర పెంపుతో ఖజానాపై అదనపు భారం పడుతోంది. అధికారులు, కాంట్రాక్టర్ల కుమ్మక్కై నిబంధనలకు నీళ్లొదిలారన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు అద్దె భవనాల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 188 గురుకుల విద్యాసంస్థలు ఉన్నాయి. వాటిలో 98 గురుకులాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం 2016-17, 2022-23లో రూ.463 కోట్లు మంజూరు చేసింది. ఒక్కో భవనానికి రూ.4.20 కోట్ల చొప్పున కేటాయించగా జీ ప్లస్ 3 భవనంతో పాటు ఓహెచ్ఎస్ఆర్, ప్రహరిగోడ, కిచెన్, డైనింగ్ నిర్మించాలి. ఇప్పటి వరకు రూ.164 కోట్ల ఖర్చుతో 43 భవనాల నిర్మాణం పూర్తి చేసినట్లు ఆ శాఖ నివేదికల్లో పేర్కొన్నా.. పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించకపోవడంతో వాటిలో చాలావరకు అందుబాటులోకి రాలేదు. ఇప్పటికీ మరో 51 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. 2022-23లో రూ.195 కోట్లతో 45 పనులు మంజూరు కాగా వీటిలో ఒక్కటీ పూర్తికాలేదు. 2016-17లో మంజూరైన వాటిలో సైతం చాలా వరకు అసంపూర్తిగానే ఉన్నాయి. కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేటలో భవనం జీ ప్లస్ 2 వరకే పూర్తయింది. నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయకుండా అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. ఇబ్రహీంపట్నంలో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది. నల్గొండ జిల్లా దామరచర్లలో ఇటీవల పనులు మొదలుపెట్టి మొదటి అంతస్తు శ్లాబ్ వేశారు. అదనపు నిధులు మంజూరయ్యాకే పనులు కొనసాగిస్తామని కాంట్రాక్టర్ పనులు



ఆపేస్తే.. అధికారులు మౌనంగా ఉండిపోయారు. రంగారెడ్డి జిల్లా కౌడిపల్లిలో స్థల సేకరణలో ఇబ్బందులను సాకుగా చూపుతూ పనులు మొదలుపెట్టలేదు. హైదరాబాద్, ఏటూరు నాగారం, భద్రాచలం, ఉ ట్నూరు, మెదక్ తదితర డివిజన్లలో కూడా భవనాలు పూర్తికాలేదు. ఈ పనులు మంజూరై 8 ఏళ్లు దాటిపోవడంతో ఏడాదికి 7 శాతం చొప్పున 56 శాతం ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడింది. అప్పటి ధరలకు అనుగుణంగా ఒక్కో భవనానికి రూ.4.20 కోట్ల చొప్పున నిర్ణయించగా అదనంగా రూ.2.50 కోట్లకుపైనే చెల్లించాల్సి వచ్చింది.

పునాదిలో రాయి కటింగ్‌కే రూ.కోటి!:

భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాల్సిన ఇంజినీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నిబంధనలను విస్మరించారు. అందుకు మెదక్ జిల్లా నర్సాపూర్, హైదరాబాద్‌లోని ఆసిఫనగర్ భవన నిర్మాణాలే ఉ దాహరణ. నర్సాపూర్‌లో పునాదుల్లో రాయి కటింగ్‌కు సుమారు రూ.1.20 కోట్లు ఖర్చు చేశారు.

# నార్నూరు ఉప మార్కెట్ యార్డ్ లో పిచ్చి మొక్కలు తొలగింపు



నార్నూర్,అక్టోబరు28 (సందేశం టైమ్స్): ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ ఉప మార్కెట్ యార్డులో వెదజల్లుతున్న దుర్వాసన లో ప్రచురితమైంది. పంచాయతీ డివిజన్ అధికారి ప్రభాకర్, నార్నూర్ పంచాయతీ కార్యదర్శి మోతిరామ్ స్పందించారు. పంచాయతీ కార్మికులతో మార్కెట్ పరిసరాలలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరిచారు.

%ఇంద్రవెల్లి మార్కెట్ యార్డ్ కార్యదర్శి శ్రీనివాసుని డీఎల్‌పీవో ప్రభాకర్ ఫోన్ లో సమాచారం తెలుసుకున్నారు. పిచ్చి మొక్కల తొలగింపును దగ్గరుండి చేయించారు. పలు విషయాలను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. ఈయన వెంట నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేష్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాదవ్ కైలాస్, నాయకులు మహమ్మద్ ఖురేషి తదితరులున్నారు.

# సూర్యాపేట జిల్లాలోని 93 షాపులకు డ్రా..




సూర్యాపేట, అక్టోబరు28 (సందేశం టైమ్స్): ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలోని 93 మద్యం షాపులకు డ్రా నిర్వహించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ డ్రా తీశారు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా లాటరీ నిర్వహించామన్నారు. 2025-27 సంవత్సరాలకు సంబంధించి 93 దుకాణాలు ఉండగా వాటిలో 27 గౌడ కులస్తులకు కేటాయించగా ఎస్సీలకు 10, ఎస్టీలకు 3 షాపులు రిజర్వేషన్ ప్రకారం కేటాయించామన్నారు. డ్రా ద్వారా షాపులు దక్కించుకున్న వారు డిసెంబర్ 1వ తేదీ నుంచి నూతన లైసెన్స్‌లతో దుకాణాలు నిర్వహించుకోవచ్చని, అలాగే నిబంధనల మేరకు నడపాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారులు లక్ష్మా నాయక్, ఎక్సైజ్ సీఐలు మల్లయ్య, శంకర్, నాగార్జున్‌రెడ్డి, రజిత, స్టీఫెన్‌సన్, ఐఎస్‌లు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.10 వేలు మించొద్దు..



హైదరాబాద్ సిటీ:అక్టోబరు28 (సందేశం టైమ్స్):నామినేషన్ వేసిన నాటి నుంచి ఓట్ల లెక్కింపు వరకు అభ్యర్థులు ఇతర వ్యక్తులు, సంస్థలకు రూ.10 వేలకు మించి నగదు లావాదేవీలు జరపవద్దని, చెక్కుల రూపంలో డబ్బుల బదిలీ ఉండాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్‌కుమార్‌లాల్( సహాయ వ్యయ పరిశీలకులు రామకృష్ణ సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక(లో పోటీ చేస్తున్న 58 మంది అభ్యర్థులు తమ రోజువారి ఖర్చులు నమోదు చేసే మూడు రిజిస్టర్లను మూడుసార్లు ఎన్నికల వ్యయ పరిశీలకుల ఎదుట తనిఖీ చేయించుకోవాలని విడుదల చేసిన ప్రకటనలో సూచించారు.%నేడు (27వ తేదీ) మొదటిసారి, నవంబరు 3వ తేదీన రెండోసారి, 9న మూడోసారి రిజిస్టర్ల తనిఖీ ఉంటుందన్నారు. కాగా, ఉప ఎన్నికలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఇప్పటి వరకు 102 దరఖాస్తులు వచ్చాయని ఎన్నికల అధికారులు తెలిపారు. 80 యేళ్లు దాటిన వయోధికులు, దివ్యాంగులు, పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

# విద్యా రుణం విషయంలో బ్యాంక్‌కు చుక్కెదురు

హైదరాబాద్ సిటీ,అక్టోబరు28 (సందేశం టైమ్స్)::ఓ విద్యా రుణానికి సంబంధించిన బీమా వ్యవహారాన్ని నిర్వహించడంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని పేర్కొంటూ బ్యాంకు అప్పీలును రాష్ట్రవినియోగదారుల ఫోరం తిరస్కరించింది. విద్యా రుణంలో బకాయి మొత్తాలను రద్దు చేయడంతో పాటు రుణగ్రహీత తల్లిదండ్రులకు రూ.50 వేల పరిహారం, కోర్టు ఖర్చుల కింద మరో రూ.20 వేలను ఆదేశాలు అందుకున్న నాటి నుంచి 45 రోజుల్లోగా చెల్లించాల్సిందిగా గతంలో జిల్లా ఫోరం ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేసు వివరాల్లోకి వెళ్తే, యూఎసలో ఉన్నత విద్యనభ్యసించడం కోసం లతిక శ్రీదత్త నంబూరి అనే విద్యార్థి 2011లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద రూ.10 లక్షల విద్యా రుణం తీసుకున్నారు. ఆ మొత్తం రుణంపై జీవిత కాలానికి బీమా కూడా తీసుకున్నారు. ఆ సమయంలో అతడి తల్లిదండ్రులు తమ ఇంటిని సెక్యూరిటీగా చూపించారు. ఈ నేపథ్యంలో 2016లో అమెరికాలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో శ్రీదత్త మృతి చెందారు. దీంతో రుణాన్ని బీమా ద్వారా క్లెయిమ్ చేయాలని బ్యాంకును విద్యార్థి తల్లిదండ్రులు కోరారు. దానికి ఒప్పుకోని బ్యాంకు, బీమా గడువు 2014లోనే ముగిసిందని, తిరిగి రెన్యూవల్ చేయకపోవడంతో రుణం మొత్తాన్ని చెల్లించాలని లేకపోతే హామీగా పెట్టిన తమ ఇంటిని జప్తు చేస్తామని తెలిపింది. దీనిపై విద్యార్థి తల్లిదండ్రులు జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించగా.. రుణం మొత్తాన్ని రద్దు చేయాల్సిందిగా ఫోరం తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ బ్యాంకు, రాష్ట్రఫోరంను ఆశ్రయించింది. ఇరుపక్షాల వాదనలు విన్న రాష్ట్రఫోరం తీర్పునిస్తూ.. బ్యాంకు 2005లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం రుణానికి బీమా కవరేజీ జీవిత కాలానికి ఉండాలి, కానీ వినియోగ దారులకు తెలియకుండా దానిని బ్యాంకు మూడు సంవత్సరాలకు పరిమితం చేసిందని పేర్కొంది. బ్యాంకు పత్రాల్లో రుణానికి సంబంధించిన వివరాలు పూర్తిగా లేవని, పాలసీ కాపీని కూడా రుణగ్రహీతలకు బ్యాంకు అందజేయలేదని పేర్కొంది. దీంతో పాలసీ 2014లోనే ముగిసిందని బ్యాంకు చేసే వాదనలు చెల్లవని పేర్కొంటూ.. ఇలాంటివి రుణ వసూళ్ల వివాదాల కిందికి కాకుండా సేవల లోపం కిందికి వస్తాయని తెలిపింది. బ్యాంకు అప్పీలును కొట్టివేస్తూ.. జిల్లా ఫోరం ఇచ్చిన తీర్పును యథాతథంగా అమలు చేయాలని ఆదేశించింది.




# క్రీడావార్తలు




## అయ్యర్ స్థానంలో తెలుగోడికి ఛాన్స్!




క్రీడా వార్తలు: భారత బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అతడు సిడ్నీ ఆస్పత్రిలోని ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఈ పరిణామం భారత్ కు గట్టి ఎదురు దెబ్బే అని చెప్పొచ్చు. శ్రేయస్ అయ్యర్ కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఇదే సమయంలో నవంబర్ 30 నుంచి దక్షిణాఫ్రికా సిరీస్‌లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అయ్యర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు జట్టు యాజమాన్యం ప్రత్యామ్నాయాలు ప్రారంభించిందని సమాచారం. అయ్యర్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు దిగుతుంటాడు. ఈ స్థానాన్ని భర్తీ కోసం ముగ్గురు పేర్లు వినిపిస్తుండగా.. వారిలో తెలుగోడు తిలక్ వర్మ పేరు కూడా ఉందని తెలుస్తోంది.శ్రేయస్ అయ్యర్ స్థానం భర్తీ చేసేందుకు మొదటగా సంజూ శాంసన పేరు వినిపిస్తోంది. గత వన్డే సిరీస్‌లో సంజూ చూపిన అద్భుతమైన ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుని అతనికి అవకాశం దక్కే అవకాశాలు ఉన్నాయి. సంజూ శాంసన్ ఇప్పటివరకు ఆడిన 16 వన్డే మ్యాచ్‌లలో 56.66 అద్భుతమైన సగటుతో 510 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇక జాబితాలో వినిపిస్తోన్న రెండో పేరు తిలక్ వర్మ. గత నెలలో ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై మ్యాచ్ గెలిపించిన ఇన్నింగ్స్‌తో తిలక్ వర్మ రాత్రికి రాత్రే స్టార్‌గా మారాడు. యువ ఆటగాడైన తిలక్ వర్మను ఎంపిక చేస్తే దక్షిణాఫ్రికా సిరీస్‌లో నంబర్ 4లో భారత బ్యాటింగ్‌కు మరింత బలం, దూకుడు లభిస్తాయని క్రీడా నిపుణులు చెబుతున్నారు.

ఇక మూడో ఆప్షన్‌గా రియాన్ పరాగ్ వినిపిస్తోంది. ఇతడు గత ఏడాది శ్రీలంకతో వన్డేల్లో అరంగేట్రం చేసినప్పటికీ.. గాయం కారణంగా జట్టు నుంచి దూరమయ్యాడు. పరాగ్ ఆడిన ఒక్కే ఒక వన్డేలో 15 పరుగులు చేశాడు. అలానే 9 ఓవర్లలో 3 వికెట్లు పడగొట్టాడు. ఈ ముగ్గురు ప్లేయర్లలో సంజూ శాంసన్ అత్యుత్తమ వన్డే సగటును కలిగి ఉండటం వల్ల శ్రేయస్ అయ్యర్ స్థానాన్ని భర్తీ చేయగల ప్లేయర్ అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. తిలక్ వర్మ అయితే 4వ స్థానానికి బలమైన వ్యక్తిగా ఉంటాడని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా, తుది ఎంపిక జట్టు అవసరాలు, సెలెక్టర్ల నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

## శ్రేయస్ ఆరోగ్యం నిలకడగానే ఉంది: సూర్యకుమార్




టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్‌ను అందుకునే క్రమంలో కిందపడిపోయాడు. అతడి పక్కటెముకలు నేలకు బలంగా తాకడంతో అతడి ప్లీహానికి తీవ్ర గాయమైంది. అంతర్గత రక్తస్రావం కావడం వల్ల శ్రేయస్‌ను ఐసీయూలో చేర్చి చికిత్స అందించారు. ఈ నేపథ్యంలో టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ శ్రేయస్ గాయంపై కీలక విషయాలు వెల్లడించాడు.'శ్రేయస్ గాయపడ్డాడని తెలిసిన వెంటనే అతడికి ఫోన్ చేశాను. కానీ మొబైల్ అతడి దగ్గర లేదని తెలిసింది. మళ్లీ వెంటనే ఫిజియో కమలేశ్ జైన్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. పెద్దగా కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పాడు. అయ్యర్‌తో కూడా మాట్లాడించాడు. గత రెండు రోజులుగా అయ్యర్ నాతో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. అతడి ఆరోగ్యం నిలకడగానే ఉంది. కొన్ని రోజులు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండనున్నాడు. ప్రస్తుతం శ్రేయస్ అందరికీ స్పందిస్తున్నాడు. అందరితోనూ మాట్లాడుతున్నాడు. ఇది మంచి విషయం' అని సూర్య వ్యాఖ్యానించాడు. మరోవైపు టీమిండియా ఫిజియోలను బీసీసీఐచీఫ్ ప్రత్యేకంగా అభినందించారు. వారు వేగంగా స్పందించి ఆసుపత్రికి తరలించడం వల్లే అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పిందని అన్నారు.

రీఎంట్రీ అప్పుడేనా..?

శ్రేయస్ అయ్యర్‌కు అదృష్టవశాత్తు ప్రాణాపాయం తప్పింది. ప్లీహం గాయం నుంచి పూర్తిగా కోలుకునేందుకు కనీసం మూడు నెలల సమయం పడుతుందని డాక్టర్లు తెలిపారు. దీంతో శ్రేయస్ మైదానంలో బ్యాట్ పట్టేందుకు సుదీర్ఘ సమయమే పట్టనుంది. దీని ప్రకారం ఐపీఎల్ 2026లో శ్రేయస్ మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి

## తొలి టీ20.. భారత తుది జట్టు ఇదే!




ఆస్ట్రేలియా, భారత్ మధ్య అక్టోబర్ 29(బుధవారం) నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్‌న(%20 ఔజ% 2026)కు సన్నాహకంగా ఈ సిరీస్‌ను ఉపయోగించుకోవాలని టీమిండియా చూస్తోంది. 5 మ్యాచ్‌ల సిరీస్‌లో మొదటి మ్యాచ్ కాన్‌బెర్రాలోని మనుకా ఓవల్ వేదికగా జరగనుంది. 2-1 తేడాతో వన్డే సిరీస్ కోల్పోయిన టీమిండియా.. పొట్టి సిరీస్ అయినా పట్టాలనే పట్టుదలతో ఉంది.పొట్టి ఫార్మాట్‌లో ఆస్ట్రేలియాపై భారత్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటి వరకు ఆడిన 32 మ్యాచ్‌ల్లో 20 సార్లు గెలుపొందింది. ఆసీస్ కేవలం 11 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో భారత యువ జట్టు ఇదే ఫామ్‌ను కొనసాగించాలని భావిస్తోంది. ఇటీవలి కాలంలో సూపర్ ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లపై అభిమానుల భారీగా అంచనాలు పెట్టుకున్నారు.విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ అద్భుతంగా రాణిస్తున్నాడు. వన్ డౌన్‌లో తిలక్ వర్మ అదరగొడుతున్నాడు. సంజూ శాంసన్ సక్సెస్ ట్రాక్‌లోనే ఉన్నాడు. గిల్ నుంచి స్థాయికి తగ్గ ఇన్నింగ్స్‌లు బాకీ ఉన్నాయి. శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండర్లుగా సత్తా చాటుతున్నారు. వరుణ్ చక్రవర్తి పర్వాలేదనిపిస్తున్నాడు. బుమ్రా, అర్ష్‌దీప్ రాణిస్తున్నారు. ప్రస్తుతం కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ఫామ్ ఒక్కటే టీమిండియా(%ువుఎ ×అఎఱు%)ను కలవరపెడుతుంది. ఈ ఆసీస్ సిరీస్‌లో అయినా లయ అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఇప్పటికే సూర్య ఫామ్‌పై హెడ్ కోచ్ గంభీర్ కూడా స్పందించాడు. ఫామ్ అనేది సమస్యే కాదని స్పష్టం చేశాడు.అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), సంజూ శాంసన్, శివమ్ దూబే, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా.

## బంగ్లాపై వెస్టిండీస్ ఘన విజయం




చట్టోగ్రామ్, అక్టోబర్ 28: బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్ లో 16 పరుగుల తేడా వెస్టిండీస్ విజయం సాధించింది. చట్టోగ్రామ్ వేదికగా నిన్న (సోమవారం) బంగ్లా, విండీస్ మధ్య తొలి టీ 20 మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కరేబియన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. షాయ్ హోప్ (46లి), రోవ్‌మన్ పావెల్ (44లి), అలిక్ అథనాజ్ (34), బ్రాండన్ కింగ్ (33) రాణించారు. షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్ పరుగు ఖాతా ఓపెన్ చేయకుండానే పెవిలియన్ చేరాడు. ఇక బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్ రెండు, రిషద్ హొస్సేన్ ఒక వికెట్ తీశారు.అనంతరం 166 పరుగుల టార్గెట్‌ను ఛేదించే క్రమంలో బంగ్లాదేశ్ ఓ మోస్తరు పోరాటం చేసి చేతులెత్తేసింది. దీంతో 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌటైంది. తంజిమ్ హసన్ (33), తౌహిద్ హృదోయ్ (28), నసుమ్ అహ్మద్ (20) ఓ మోస్తరు ఇన్నింగ్స్‌లు ఆడారు. స్టార్ బ్యాటర్, కెప్టెన్ అయిన లిట్టన్ దాస్ 5 పరుగులకే ఔటయ్యాడు. వెస్టిండీస్ బౌలర్లలో జేడన్ సీల్స్ జేసన్ హోల్డర్ తలో 3 వికెట్లు తీశారు. అకీల్ హొసేన్ 2, ఖారీ పియెర్, రొమారియో షెపర్డ్ తలో వికెట్ పడగొట్టారు.బంగ్లాదేశ్, వెస్టిండీస్ మధ్య మూడు మ్యాచుల టీ20 సిరీస్ జరుగుతుంది. ఈ సిరీస్‌లోని రెండో టీ20 కూడా చట్టోగ్రామ్( వేదికగా అక్టోబర్ 29న జరుగనుంది.

## అప్పుడే కోహ్లీ రిటైర్‌మెంట్: ఏబీడీ




టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. తన అంతర్జాతీయ కెరీర్ చరమాంకంలో ఉన్నాడు. ఇప్పటికే టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. అయితే ఆసీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన విరాట్.. మూడో వన్డేలో ఫామ్‌ను అందుకున్నాడు. ఇక 'విరాట్ రిటైర్ అయ్యే టైం వచ్చింది' అని కొందరు అంటుంటే.. 'ఈ వన్డే తర్వాత కోహ్లీ కనిపించడు' అంటూ మరికొందరు విమర్శలు చేస్తూనే వచ్చారు. వారందరికీ మూడో వన్డేలో 74 పరుగులతో నాటౌట్‌గా నిలిచి బ్యాట్‌తో సమాధానం చెప్పాడు. అయితే ఈ ఇన్నింగ్స్ తర్వాత సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్‌విరాట్‌కు మద్దతుగా నిలిచాడు.'విరాట్‌ను సెలబ్రేట్ చేసుకోనివ్వండి. అతడి లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకోనివ్వండి. కృతజ్ఞతలు అందుకునేందుకు విరాట్ అర్హుడు. నాకు తెలిసి అతడిలో మరో ఐదేళ్ల క్రికెట్ ఆడగల సత్తా ఉంది. కోహ్లీ 2027 వరల్డ్ కప్ తర్వాతే తన అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటిస్తాడని నా అభిప్రాయం. యథావిధిగా ఐపీఎల్(%ఱూ%)లో కొనసాగుతాడు. అతడు మరో మూడు లేదా నాలుగేళ్ల పాటు.. కుదిరితే ఐదేళ్లు మనకు మైదానంలో కనిపిస్తాడు. ఐపీఎల్ కంటే కూడా ప్రపంచ కప్ సన్నద్ధతకు చాలా సమయం వెచ్చించాల్సి వస్తుంది.జట్టులో విరాట్‌కు ఎంతో ప్రముఖ పాత్ర ఉంది. జట్టులో కోహ్లీ ఉన్నాడంటే చాలు.. మిగతా యువ ఆటగాళ్లు మానసికంగా దృఢంగా ఉంటారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇతర ప్లేయర్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతారని అనడంలో ఎటువంటి సందేహం లేదు. మరో విషయం ఏంటంటే.. వారు కొన్నిసార్లు బ్యాట్‌తో రాణించలేకపోయినా.. జట్టు మీద తమదైన ముద్ర వేయగలరు' అని ఏబీడీ వివరించాడు.

## యశస్వి జైస్వాల్ సంచలన నిర్ణయం



క్రీడా వార్తలు: టీమిండియా టెస్ట్ జట్టు ఓపెనర్ యశస్వి జైస్వాల్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. భారత్ తరఫున ఆడేందుకు ఎలాంటి మ్యాచులు లేకపోవడంతో దేశవాళీ క్రికెట్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. త్వరలో జరుగనున్న రంజీ ట్రోఫీ 2025-26 మూడో రౌండ్ మ్యాచ్ ఆడేందుకు రెడీ ఉన్నట్లు.. తన హోం టీమ్ మేనేజ్‌మెంట్‌కు లేఖ రాశాడు. ఈ విషయాన్ని సోషల్‌మీడియా వేదికగా వెల్లడించాడు.కొద్ది కాలం క్రితం తన హోం జట్టు ముంబైని కాదని గోవాకు ఆడాలని జైస్వాల్‌నిర్ణయించుకున్నాడు. అయితే తరువాత జరిగిన కొన్ని పరిణామాల కారణంగా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. ఈక్రమంలో తాజాగా రాజస్థాన్‌తో జరగబోయే మూడో రౌండ్ మ్యాచ్‌కు ముంబై తరఫున ఆడేందుకు అందుబాటులో ఉన్నట్లు జైస్వాల్ ప్రకటించాడు. అయితే తమను కాదని వెళ్లిపోవాలని చూసిన జైస్వాల్‌కు ముంబైమేనేజ్‌మెంట్ అవకాశం ఇస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఒక వేళ అవకాశం ఇస్తే అతను ముంబై జట్టులో కీలకమవుతాడు.ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో జైస్వాల్ పాల్గొన్నాడు. అయితే అక్టోబర్ 29 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20ల సిరీస్‌కు అతను సెలెక్ట్ కాలేదు. దీంతో దేశీయ క్రికెట్ ఆడాలని నిర్ణయించుకున్నాడు. రాజస్థాన్, ముంబై మధ్య మ్యాచ్ నవంబర్ 1 నుంచి జైపూర్‌లో జరుగుతుంది.

## సూర్య ఫామ్ సమస్యే కాదు: గంభీర్




సూర్య కుమార్ యాదవ్.. టీమిండియా టీ20 జట్టు కెప్టెన్ అయ్యాక పెద్దగా రాణించలేకపోతున్నాడు. ఇటీవల జరిగిన ఆసియా కప్‌లోనూ నిరాశపరిచాడు. 7 మ్యాచ్‌లు ఆడి కేవలం 72 పరుగులే చేశాడు. అయితే ఈ విషయంపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. దూకుడుగా ఆడే క్రమంలో సూర్య త్వరగా ఔటవుతున్నాడని, కాబట్టి అతడి ఫామ్ గురించి ఆందోళన పడటం అనవసరమని అన్నాడు.'నిజాయితీగా చెప్పాలంటే సూర్య కుమార్ యాదవ్ బ్యాటింగ్ ఫామ్ నన్ను పెద్దగా కలవర పెట్టట్లేదు. ఎందుకంటే డ్రెస్సింగ్ రూంలో మేం దూకుడైన బ్యాటింగ్ శైలికి ప్రణాళిక రూపొందించుకున్నాం. దాన్ని అనుసరించినప్పుడు వైఫల్యాలు కూడా ఎదురవుతుంటాయి. 30 బంతుల్లో 40 పరుగులు చేయడం సూర్యకు తేలికైన విషయం. అలా చేసి కూడా విమర్శలను తప్పించుకునే వెసులుబాటు ఉంది.కానీ మేం అలా చేయాలని అనుకోవడం లేదు. దూకుడుగా ఆడి వైఫల్యం ఎదురైనా అంగీకరించాలని కలిసికట్టుగా నిర్ణయం తీసుకున్నాం. ఆసియా కప్‌లో అభిషేక్ శర్మ గొప్పగా ఆడాడు. అతడు ఇదే ఫామ్‌ను ఆస్ట్రేలియాతో సిరీస్‌లోనూ కొనసాగించాలని ఆశిస్తున్నాం. సూర్య కూడా ఫామ్ అందుకుంటే అతడు మరింత బాధ్యత తీసుకుంటాడు. ఎ

# బిజినెస్



## భారీ నష్టాల నుంచి కోలుకున్న సూచీలు..
## ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే

ఉదయం భారీ నష్టాలను చవి చూసిన దేశీయ సూచీలు చివర్లో కోలుకున్నాయి. ఇంట్రాడే కనిష్టం నుంచి దాదాపు 400 పాయింట్లు పుంజుకున్నాయి. చివరకు ఓ మోస్తరు నష్టాలతో రోజును ముగించాయి. చైనా–అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కుదిరే సూచనలు ఉన్నాయని వార్తలు రావడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించనుందనే అంచనాలు వెలువడిన నేపథ్యంలో మదుపర్లు మళ్లీ కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ ఓ మోస్తారు నష్టాలతో ముగిశాయి. గత సెషన్ ముగింపు (84, 778)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం 150 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత కిందకు దిగజారింది. ఒక దశలో సెన్సెక్స్ 550 పాయింట్లకు పైగా కోల్పోయి 84, 219 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత భారీ నష్టాల నుంచి రికవరీ అయింది. చివరకు 150 పాయింట్ల నష్టంతో 84, 628 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 29 పాయింట్ల నష్టంతో 25, 936 వద్ద స్థిరపడింది %సెన్సెక్స్‌లో సుజ్‌లాన్ ఎనర్జీ, జిందాల్ స్టీల్, ఇండస్ టవర్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, యూపీఎల్ మొదలైన షేర్లు లాభాలు




ఆర్జించాయి వోడాఫోన్ ఐడియా, సుప్రీమ్ ఇండస్ట్రీస్, బీఎస్ఈ లిమిటెడ్, టొరెంట్ పవర్, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 14 పాయింట్ల స్వల్ప నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ మాత్రం 99 పాయింట్ల లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.27గా ఉంది.

## వరుసగా రెండో రోజూ
## తగ్గిన గోల్డ్ రేట్స్

ఇంటర్నెట్ డెస్క్: ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది %వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది.%ఇక అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగుతోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది.

ధరల తగ్గుదలకు కారణాలు




మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతులపై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రాయాలు తొలగిపోయాయని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదపర్లకు కొత్త ఊపునిచ్చింది.

గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. వార్త రాస్తున్న సమయానికి ధరల వివరాలు పైన తెలిపిన విధంగా ఉన్నాయి. కాబట్టి బంగారం కొనుగోలు చేసే ముందు.. ధరలు మళ్లీ ఒకసారి పరిశీలించుకోగలరు.

## అమెజాన్‌లో భారీ స్థాయిలో తొలగింపులకు రంగం సిద్ధం..
## 30 వేల మందిపై వేటు




ఇంటర్నెట్ డెస్క్: భారీ స్థాయిలో ఉద్యోగులను తొలగించేందుకు టెక్ దిగ్గజం అమెజాన్ సిద్ధమవుతోంది. దాదాపు 30 వేల మంది కార్పొరేట్ ఉద్యోగులకు ఉద్వాసన పలికేందుకు కంపెనీ సిద్ధమైనట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ వారం నుంచే తొలగింపులు ప్రారంభం అయ్యే ఛాన్సుంది. అమెజాన్‌లో 3.5 లక్షల మంది కార్పొరేట్ ఉద్యోగుల్లో ఈసారి ఏకంగా 10 శాతం మంది జాబ్ కోల్పోనున్నారు. 2020 తరువాత కంపెనీలో ఈస్థాయిలో లేఆఫ్స్ జరగడం ఇదే తొలిసారి అని టెక్ వర్గాలు చెబుతున్నాయి. తొలగింపులకు సంబంధించి మంగళవారం నుంచి ఈమెయిల్స్ ద్వారా సమాచారం తెలియజేస్తారు %ఈసారి సంస్థకు చెందిన పలు విభాగాల్లో కోతలు ఉండనున్నాయి. మానవవనరుల విభాగం, ఆపరేషన్స్, డివైజెస్, సర్వీసులు, అమెజాన్ వెబ్ సర్వీసుల్లో కార్పొరేట్ ఉద్యోగులు ఉద్వాసనకు గురికానున్నారు. మానవ వనరుల విభాగంలో ఈసారి 15 శాతం మంది తమ జాబ్ కోల్పోయే ప్రమాదం ఉంది. కరోనా సంక్షోభ సమయంలో భారీ స్థాయిలో నియామకాలు చేపట్టిందుకు దిద్దుబాటు చర్యల్లో భాగంగా అమెజాన్ తొలగింపులకు సిద్ధమవుతోంది. కంపెనీలో అధికార గణాన్ని తగ్గించాలన్న సీఈఓ యాండీ జెస్సీ యోచనలో భాగంగా ఈ లేఆఫ్స్ జరుగుతున్నాయి. తీసుకోనున్నారు. ముఖ్యంగా సంస్థలో మేనేజర్ల సంఖ్యను కుదించాలన్న యోచనలో సీఈఓ ఉన్నారు. ఏఐ వినియోగం పెరిగే కొద్దీ మరిన్ని తొలగింపులు ఉంటాయని కూడా సీఈఓ ఇటీవల సంకేతాలిచ్చారు. కార్పొరేట్ విభాగ పునర్ వ్యవస్థీకరణ జరుగుతున్నప్పటికీ ఈ హాలిడే సీజన్‌లో అనేక మందికి అమెజాన్ తాత్కాలిక ఉపాధి అవకాశాలు కల్పించనుంది. ఈ సీజన్‌లో సుమారు 2. 50 లక్షల మందికి సంస్థలో జాబ్ లభించే అవకాశం ఉంది. పండుగ సీజన్‌లో పెరిగే రద్దీని తట్టుకునేందుకు, వేర్ హౌస్ కార్యకలాపాల కోసం సంస్థ తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించుకోనుంది.

## పీనట్‌బటర్ అండ్ జెల్లీ
## కంపెనీలో 51శాతం వాటా




హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ తన ప్రీమియం ఐస్ క్రీమ్స్, డిజర్ట్స్ శ్రేణిని మరింత విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ముంబై కేంద్రంగా పనిచేసే పీనట్‌బటర్ అండ్ జెల్లీ ప్రైవేట్ లిమిటెడ్ ఈక్విటీలో 51 శాతం వాటాను రూ.9 కోట్లకు కొనుగోలు చేస్తోంది. స్కై గేట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ చేతిలో ఉన్న ఈ వాటా కొనుగోలు కోసం త్వరలోనే ఒప్పందం చేసుకోబోతున్నట్టు హెరిటేజ్ ఫుడ్స్ తెలిపింది. మిగిలిన 49 శాతం వాటా పీనట్‌బటర్ అండ్ జెల్లీ ప్రైవేట్ లిమిటెడ్ ప్రమోటర్ల చేతిలోనే ఉంటుంది. అయితే వచ్చే ఏడాది మార్చి తర్వాత ఈ కంపెనీ ఈక్విటీలో మరో 20 శాతం వాటాను అప్పటి ధర ప్రకారం కొనుగోలు చేసే అవకాశం ఉంచుకున్నట్టు హెరిటేజ్ ఫుడ్స్ పేర్కొంది. పీనట్‌బటర్ అండ్ జెల్లీ ఆరోగ్యానికి హాని చేయని హై ప్రొటీన్‌తో కూడిన ఐస్ క్రీములు, డిజర్ట్‌ల తయారీలో మంచి పేరుంది. పంచ దార లేకుండా సంప్రదాయ తీపి పదార్థాలతో విరిగిన పాల నుంచి తీసే ప్రొటీన్‌తో తయారు చేసే ఈ ఉత్పత్తులను పీనట్‌బటర్.. 'గెట్ ఏ వే' బ్రాండ్ పేరుతో విక్రయిస్తోంది.

## ప్రభుత్వ బ్యాంకుల్లోకి
## 49శాతం విదేశీ పెట్టుబడులు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో (పీఎసబీ) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫడీఐ) పరిమితిని 49 శాతానికి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ పెట్టుబడుల పరిమితి అంశాన్ని కేంద్ర ఆర్థిక శాఖ ప్రతిపాదించిందని.. దీనిపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ)ను కూడా అభిప్రాయం కోరినట్లు సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. అయితే, ఈ ప్రతిపాదన ఇంకా కొలిక్కి రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం పీఎసబీల్లో విదేశీ పెట్టుబడుల పరిమితి 20 శాతంగా ఉంది. అంటే, ఈ పరిమితిని రెట్టింపునకు పైగా పెంచాలని కేంద్రం యోచిస్తున్నది. కాగా, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ప్రస్తుతం 74 శాతం వరకు విదేశీ పెట్టుబడులకు అనుమతి ఉన్న సంగతి విదితవే. మరిన్ని విదేశీ పెట్టుబడులకు అనుమతివ్వడం ద్వారా దేశంలో పెరుగుతున్న రుణ డిమాండ్‌కు అనుగుణంగా పీఎస్‌బీలు మూలధన నిధులు సమకూర్చుకోగలుగుతాయని కేంద్రం భావిస్తోంది. ఈ పరిమితిని గణనీయంగా పెంచినప్పటికీ, కనీసం 51 శాతం వాటా కలిగి ఉండటం ద్వారా పీఎన్‌బీలపై నియంత్రణాధికారాలను మాత్రం ప్రభుత్వం కలిగి ఉండనుంది. ఈ సెప్టెంబరు 30 నాటికి విదేశీ పెట్టుబడులు అత్యధికంగా కెనరా బ్యాంక్‌లో 12 శాతంగా ఉండగా.. అత్యల్పంగా యూకో బ్యాంక్‌లో దాదాపు సున్నాగా ఉన్నాయి. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ), కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ సహా దేశంలో డజను పీఎసబీలున్నాయి. ఈ మార్చి నాటికి ఈ డజను పీఎసబీల ఆస్తుల మొత్తం విలువ దాదాపు 1.95 లక్షల కోట్ల డాలర్లు. అంటే, మన కరెన్సీలో సుమారు రూ.171 లక్షల కోట్లు. దేశీయ బ్యాంకింగ్ రంగ మొత్తం ఆస్తుల్లో 55 శాతానికి సమానమిది. %గడిచిన కొన్నేళ్లలో దేశీయ బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగంపై విదేశీ ఇన్వెస్టర్ల ఆసక్తి గణనీయంగా పెరిగింది. ప్రైవేట్ బ్యాంకింగ్ రంగంలోకి ఈ మధ్య కాలంలో వచ్చిన భారీ పెట్టుబడులే ఇందుకు నిదర్శనం. ప్రపంచంలో అతిపెద్ద ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజర్ బ్లాక్‌స్టోన్ గ్రూప్.. కేరళకు చెందిన ఫెడరల్ బ్యాంక్‌లో 9.99 శాతం వాటాను రూ.6,196 కోట్లకు దక్కించుకుంది. గల్ఫ్ ప్రాంత బ్యాంకింగ్ దిగ్గజం ఎమిరేట్స్ ఎన్‌డీబీ.. ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో 60 శాతం వాటాను రూ.26,853 కోట్లకు చేజిక్కించుకుంది. యెస్ బ్యాంక్‌లో 20 శాతం వాటాను జపాన్‌కు చెందిన సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్ఎంబీసీ) రూ.13,483 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ మధ్యనే తన వాటాను మరో 5 శాతం మేర పెంచుకుంది. ఐడీఎఫసీ ఫస్ట్ బ్యాంక్‌లో అంతర్జాతీయ ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజాలైన వార్‌బర్గ్ పింకస్, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (ఏడీఐఏ) కలిసి రూ.7,500 కోట్ల పెట్టుబడులు పెట్టాయి. కాగా, గడిచిన కొన్నేళ్లలో మొండి బకాయిలు

## పుదుచ్చేరిలో
## ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు




: కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఒలెక్ట్రా విద్యుత్ బస్సుల సేవలు ప్రారంభమయ్యాయి. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓజీఎల్) తయారు చేసిన 25 ఎలక్ట్రిక్ బస్సులను పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కే కైలాశ్‌నాథన్, ముఖ్యమంత్రి రంగసామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ బస్సులను మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) గ్రూప్ సంస్థ ఈవీట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్.. గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) విధానంలో 12 సంవత్సరాల పాటు నడిపించడంతో పాటు వాటి నిర్వహణను చేపడుతుంది. ఈ ఎలక్ట్రిక్ బస్సులు ఒకసారి చార్జింగ్‌తో 200 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణిస్తాయి.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006